# 375.

"ఆయన మృతులలో నుండి లేచియున్నాడు"

మత్తయి 28:7

పల్లవి:ఆనందమే మనకిలలో - మనకానందమే ప్రభు లేచెన్

ఆనందమే మనకిలలో

1. పాపుల మిత్రుడు పాపరహితుడు - పాపుల కొరకై శాప గ్రాహియై
మోపుగ శాపము వీపున మోసె పాపపు ఋణము తీర్చె ॥మన॥

2. పొంతిపిలాతు సముఖమునందు - శాస్త్రుల పెద్దల యెదుటను నిలిచె
స్తోత్రార్హుండు మరణము గెలిచె - సైతానును ఓడించె ॥మన॥

3. మరణ భయము లేని వారమై - మరణమున్ గెల్చిన యేసుని జేరి
తరుణమును పోగొట్టుకొనక -పరమ ప్రభువును చాటన్ ॥మన॥

4. లేచిన ప్రభువు ప్రియులను జూచి - గాచెదనంచు అభయమునిచ్చె
తీసివేసెను చింతయు నంతను - రోసెదమిపుడే లోకమున్ ॥మన॥

5. పరమునకేగి పంపెనాత్మను - పరవశులైరి శిష్యులు గదిలో
కొరతలేని శక్తిని పొందిరి - శిరముల నెత్తిచాటిరి ॥మన॥

6. మన ప్రభుయేసు వచ్చుచుండె - మనము రెప్పపాటున మారి
తనివి దీరగా సంతసించి - వినయుని చేరెదము ॥మన॥

7. మహిమ కిరీట ధారులమై - మహిమ వస్త్రములు ధరించి
మహిమగల రాజుతో నుండి - మహిని పాలించెదము ॥మన॥